క్లుప్తంగా

మినీ ఫంక్షన్ హాల్ పూర్తయ్యేనా?

నాలుగు నెలలుగా నిలిచిన పనులు



అసంపూర్తిగా ఉన్న మినీ ఫంక్షన్ హాల్‌లో వాలీబాల్ ఆడుతున్న యువత

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని లెనిన్‌నగర్‌లో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఈ ప్రాంత ప్రజలు వివాహాలు, శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 45లక్షలు మంజూరు చేసింది. మొదట్లో పనులు వేగంగా జరిగినా నాలుగు నెలల నుంచి నిలిచిపోయాయి. పనులు సగంలోనే నిలిచిపోవడంతో వాహనాల పార్కింగ్, యువత ఆడుకునేందుకు అడ్డాగా మారిందని బస్తీవాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపి మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని బస్తీవాసులు కోరుతున్నారు.

నాపై ఆరోపణలు అవాస్తవం

16వ వార్డు కౌన్సిలర్ యాదగిరి



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో సమస్యల విషయమై వినతిపత్రం ఇచ్చేందుకు బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి వస్తే బీఆర్‌ఎస్ నాయకులు వణికిపోతున్నారని జల్‌పల్లి 16వ వార్డు కౌన్సిలర్ బుడుమాల యాదగిరి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు విషయంలో తాను డబ్బులు వసూలు చేశానంటూ బీఆర్‌ఎస్ నాయకుల చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నానన్నారు. ప్రైవేట్ వ్యక్తికి చెందిన పది గజాలలో పైప్‌లైన్ వేసేందుకు బస్తీవాసులే చందాలు వేసుకున్నారు తప్పా నాకు సంబంధం లేదన్నారు. వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడం తప్పా ఎలాంటి స్వలాభం కోసం చూడటంలేదన్నారు. తాళ్లకుంట విషయంలో చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలని ఆయన సవాలు విసిరారు.

'హ్యాండ్లూమ్' మేళాకు విశేష స్పందన



హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలో కొనుగోలుదారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురంలోని హుడా ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆలిండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మేళాలో ప్రదర్శితమవుతున్న వస్త్రాలు, ఇతర ఉత్పత్తుల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. మేళాలో కొలువైన మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతా వర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, లెనిన్, కలంకారీ, బెంగాల్ కాటన్, లక్నో చికాన్, బనారస్ చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మలు, గాజులు, చెప్పులు తదితర ఉత్పత్తులు తగ్గింపు ధరలకు లభిస్తాయని నిర్వాహకుడు అక్బర్ అలీ తెలిపారు. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే ఉంటుందన్నారు.

దివ్యాంగులకు చేయూత అందించడం అందరి బాధ్యత



దివ్యాంగులకు బస్‌పాసులు అందజేస్తున్న కార్పొరేటర్ అరుణరవీందర్‌రెడ్డి

సైదాబాద్: దివ్యాంగులకు చేయూత అందించి సహాయ పడటం అందరి బాధ్యతగా గుర్తించాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సైదాబాద్ హనుమాన్ మఠం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 52 మంది దివ్యాంగులకు ఆమె ఆర్టీసీ సిటీ, డిస్ట్రిక్ట్ బస్‌పాసులు అందజేశారు. కార్పొరేటర్ తన సొంత నిధులతో ఆర్టీసీ నుంచి బస్ పాసలు కొనుగోలు చేసి అందజేసింది. ఈపాసులు సంవత్సర కాలం చెల్లుబాటు అవుతాయి. దివ్యాంగులు సిటీ బస్‌పాస్‌తో జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా, తెలంగాణ నుంచి నడిచే అన్ని సర్వీసుల బస్సుల్లో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ అధికారులు తెలిపారు. అంధులు, మానసిక దివ్యాంగులతో పాటు మరో సంరక్షకుడికి కూడా 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి



బడంగ్‌పేట: వేడుకల్లో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు



జల్‌పల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పహాడీషరీఫ్: అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని జల్‌పల్లి మున్సిపాలిటీలో శుక్రవారం వైభవంగా జరుపుకొన్నారు. గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు శివకుమార్, దానయ్య, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, జనార్దన్, బీజేపీ కౌన్సిలర్ యాదగిరి, శ్రీరాం కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జున్ కౌన్సిలర్లు శంకర్, లక్ష్మీనారాయణ, ప్రశాంతి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

తుక్కుగూడ మున్సిపాలిటీలో..

తుక్కుగూడ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం తుక్కుగూడ, రావిర్యాల, మంఖాల్, ఇమామ్‌గూడ, దేవేందర్‌నగర్‌కాలనీ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర్య ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, ఆయా పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: మండల పరిధిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ మంద జ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్రాములు, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, పాండుగౌడ్, అమరేందర్‌రెడ్డి, చందు, శ్రీనివాస్, కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కందుకూరు చౌరస్తాలో అంబేడ్కర్ సంఘం, ప్రజా సంఘాలు, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణానాయక్, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శమంత, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సి.మల్లేష్, నాయకులు సులేమాన్, సయ్యద్ అజీజ్, గణేష్, భూపాల్‌రెడ్డి, అఫ్జల్‌బేగ్, శ్రీధర్, నరసింహచారి, వెంకటేశ్‌గౌడ్, వినోద్‌చారి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆకులమైలారంలో పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, సర్పంచ్ కలమ్మరాజు, ఎంపీటీసీ పద్మ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందీశ్వర్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. కొత్తగూడలో సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

కందుకూరు: కందుకూరు చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఎంపీపీ జ్యోతి, కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పాండు, ఎ.సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ జంగారెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు జయేందర్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిలు, ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, టి.ఇందిర, రాములు తదితరులు పాల్గొన్నారు. బేగంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, ఉప సర్పంచ్ రవీందర్, నాయకులు పూలగాజుల లింగం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాచులూరులో వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు జాపాల కృష్ణయ్య పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో..

తుక్కుగూడ: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్‌జీఓ) రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు కె.లక్ష్మణ్, కార్యదర్శి బుచ్చిరెడ్డి, నాయకులు విజయ్‌కుమార్, చంద్రశేఖర్, యశ్వంత్, గంగాధర్, శ్రీతేజ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో..

మహేశ్వరం: అంబేడ్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, అఖిల భారత కార్యకారిణి బాగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల దేవేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు టి.యాదీష్, కార్యదర్శి యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో..

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లోని మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలకు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పి.సుధామా హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌నగర్‌లో.. ఆర్‌కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి



తుక్కుగూడ: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న టీఎన్జీఓ నాయకులు



కందుకూరు: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నేతలు



తుక్కుగూడ: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మహేశ్వరం: సమావేశంలో మాట్లాడుతున్న బాగయ్య



సరూర్‌నగర్: అంబేడ్కర్ జయంతి వేడుకలో నేతలు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కే.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లక్ష్మీగణపతినగర్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11కేవీ వీరభద్రకాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు, 11కేవీ సామనగర్ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలలో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

కందుకూరు: మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల కళాశాలల్లో ఇంటర్, డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 16న చివరి తేదీ అని గురుకుల కళాశాలల జిల్లా కన్వీనర్ బి.నాగభూషణాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ డాట్ తెలంగాణ డాట్ జీఓవీ డాట్ ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మిగతా వివరాలకు సమీపంలోని బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కడ్తాల్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రపంచంలోనే అతి ఎత్తైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటంతో పాటు, అంబేడ్కర్ చిత్రపటాలకు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఉప సర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు వార్డుసభ్యులు భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చందోజీ, భిక్షపతి, మహేశ్, గణేశ్, వెంకటయ్యగౌడ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో ఇఫ్తార్ విందు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం సాయంత్రం స్థానిక జామై మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ మాసూం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానిక పట్టణంలోని వివిధ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలు పెద్ద సంఖ్యలో ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఇఫ్తార్‌విందులు మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్, ఖాదర్‌ఖాద్రీ, ఆమనగల్లు ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ అనురాధ పత్యానాయక్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టె నారాయణ, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

నిఖిత కుటుంబాన్ని ఆదుకోవాలి

ఎమ్మార్పీఎస్



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ జిల్లా మున్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ ఈనెల 16న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో అచ్చంపేట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం చలో అచ్చంపేట పోస్టర్లను వారు ఆవిష్కరించారు. నిఖిత కుటుంబ సభ్యులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, కేసును తప్పుదోవ పట్టించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని, నిఖిత మృతికి కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మైసయ్య, సుదర్శన్, అమర్‌నాథ్, రమేశ్, ఇమ్మాన్యుయెల్, ప్రవీణ్, శివ, గోపి తదితరులు పాల్గొన్నారు.

తట్టిఅన్నారంలో చలివేంద్రం ప్రారంభం

హయత్‌నగర్: ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆమె మున్సిపాలిటీలోని పలు గ్రామాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు. వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వప్న

యువత రక్తదానం చేయాలి



రక్తదానం చేస్తున్న యువకులు

లియో క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు రాజేశ్

కడ్తాల్: ప్రమాదాలు జరిగిన సమయంలో చాలా మంది క్షతగాత్రులకు సమయానికి రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని.. రక్తదానం చేసి అలాంటివారి జీవితాలను నిలబెట్టాలని లియో క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు క్యామ రాజేశ్ అన్నారు. మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో.. పూలే–అంబేడ్కర్ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం లియోక్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో జైభీమ్ భారత్ అసోసియేషన్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్యవంతులైన యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. శిబిరంలో 110 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, లియోక్లబ్ ఉపాధ్యక్షుడు భానుకిరన్, కార్యదర్శి తరుణ్, జైభీమ్ భారత్ యూత్ అధ్యక్షుడు శ్రీరామ్, మాజీ సర్పంచ్ నరేందర్, నరేశ్, మల్లేశ్, సుధాకర్, రాజు, మల్లేశ్, శ్రీకాంత్, నందు తదితరులు ఉన్నారు.

బల్సులపల్లిలో ఉచిత వైద్య శిబిరం

తలకొండపల్లి: మండల పరిధిలోని బల్సులపల్లిలో శుక్రవారం ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 206 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, గౌడసంఘం కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ అశోక్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ దాసునా యక్, నాయకులు..దశరథ్‌నాయక్, బాలకృష్ణానాయక్, రాథోడ్, యాదగిరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

మలక్‌పేట: తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ వారోత్సవాలు శుక్రవారం మలక్‌పేట ఫైర్ స్టేషన్‌లో ప్రారంభించారు. ఫైర్ ఆఫీసర్ ఎండీ ముస్తాఫా ఫైర్ ఫ్లాగ్‌ను ఎగురువేశారు. స్మారక పరేడ్ నిర్వహించి 2022–23లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక అధికారులు ప్రవీణ్‌కుమార్ (ఢిల్లీ), వాసుదేవ్ సదాశివ్ (గోవా), నితిన్‌సింగ్ రానా (ఉత్తరాఖండ్)లకు నివాళులర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈనెల 24 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని, స్కూళ్లు, షాపింగ్ మాల్స్, ఆసుపత్రిల్లో ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తామని ఫైర్ ఆఫీసర్ ఎండీ ముస్తాఫా అన్నారు. కార్యక్రమంలో ఫైర్ మెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



పరేడ్ నిర్వహిస్తున్న ఫైర్ ఆఫీసర్ ముస్తాఫా, సిబ్బంది

పర్యాటక కేంద్రంగా చందన చెరువు



చందన చెరువు వద్ద చిల్డ్రన్స్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి సబితారెడ్డి

- మంత్రి సబితారెడ్డి
- రూ.20 లక్షలతో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్కు ప్రారంభం

మీర్‌పేట: చందన చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దామని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు వద్ద రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్కును శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణలో భాగంగా ప్రభుత్వం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తోందని, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, డీఈ గోపీనాథ్; స్థానిక కార్పొరేటర్ పోరెడ్డి పద్మ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నివాస స్థలాలను క్రమబద్ధీకరించాలి

హస్తినాపురం: మురికివాడల్లోని పేదల నివాస స్థలాలను ప్రభుత్వం ఉచితంగా క్రమబద్ధీకరించే వరకు బీజేపీ వారి పక్షాన పోరాడుతుందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేశ్ గుప్తా నగర్ కాలనీలోని సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం ఆయన కాలనీవాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ, జీఓ నంబర్ 58,59లతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని, కాలనీలో ఎన్నో ఏళ్లుగా పేదలు నివాసముంటున్న ఈ ప్రాంతంలో భూములను 58 జీఓ ద్వారా 120 గజాల లోపు ఉన్న ప్లాట్లను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 530 ఇల్లు, 60 గజాల చొప్పున ఉన్న ప్లాట్లకు జీఓ 58 కింద దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పుడు జీఓ నంబర్ 59 కింద డబ్బులు చెల్లించాలని రెవెన్యూ అధికారులు నోటీసులివ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పేదలకు ఉచితంగా 120 గజాల వరకు జీఓ 58 కింద క్రమబద్ధీకరించాలని, లేదంటే తాము పేదలకు ఉచితంగా క్రమబద్ధీకరించే వరకు పేదల పక్షాన పోరాటానికి వెనుకాడేది లేదని సామ రంగారెడ్డి హెచ్చరించారు. ఎరుకల మల్లేశ్‌గౌడ్, మాదగోని రాముగౌడ్, శంకర్, శ్రీకాంత్‌గౌడ్, మాధవరెడ్డి, సుధాకర్‌రెడ్డి , బాలాజీరావు, గౌతమ్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, రామ్‌రాజ్ పాల్గొన్నారు.



భూపేశ్‌గుప్తానగర్ కాలనీలో పర్యటిస్తున్న సామ రంగారెడ్డి